మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# తెలంగాణలో పోలీసు రాజ్యం

**రామచంద్రరావు అరెస్ట్ ప్రజాస్వామికం : ఎంపీ డీకే అరుణ**



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రారావు అరెస్టు ప్రజాస్వామికమని, సొంత పార్టీ ఎమ్మెల్యేలకు సంఘీభావం తెలిపేందుకు బీజేపీ అధ్యక్షులు వెళ్ళడం నేరమా అని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు పాలన నడిపిస్తుందని దుయ్యబట్టారు. బీజేపీని అణిచివేసే కుటిల ప్రయత్నం అధికార కాంగ్రెస్ చేస్తుందని ఆరోపించారు. బీజేపీ నేతలను, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేసి,నిర్బంధించడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యేకు మద్దతుగా సంఘీభావం తెలిపేందుకు వెళ్తే.. రాష్ట్ర ప్రభుత్వానికి అంత ఉలికిపాటు ఎందుకు అని ఆమె ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని రాష్ట్రంలో నిర్బంధపు పాలన రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని, తెలంగాణ ప్రజానీకం,కామారెడ్డి ప్రజలు అన్ని గమనిస్తున్నారు. సరైన సమయంలో బుద్ధి చెబుతారని ఎంపీ అరుణ పేర్కొన్నారు.




గుజ్జుల మాధవి అశోక్ కుమార్‌లను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

## పాఠశాల కోసం

# రూ.30 లక్షల స్థల దానం

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** పెద్దమందడిలోని శ్రీ సరస్వతి శిశు మందిరం స్కూల్ నిర్మాణం కోసం 30 లక్షలు విలువ చేసే స్థలాన్ని తన అమ్మ నాన్న ల స్మారకార్తం స్వంత స్థలాన్ని దానపూర్వకంగా ఇచ్చి తన గొప్ప మనసును చాటుకున్నాడు ఒక మహోన్నత వ్యక్తి. ఆదివారం పాలమూరు జిల్లా కేంద్రంలో ఉమ్మడి పాలమూరు జిల్లా సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు దాదాపు 4000 మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యాసంస్థ పట్ల కృతజ్ఞతాభావం, పాత జ్ఞాపకాల పునరుద్ధరణతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న సరస్వతి శిశు మందిర్ పాఠశాలకు శాశ్వత భవనం లేకపోవడం గమనించిన పెద్దమందడి గ్రామ వాస్తవ్యుడు గుజ్జుల మాధవి అశోక్ కుమార్ (డిప్యూటీ తాసిల్దార్, పానగల్ మండలం) తన తల్లిదండ్రులు కీ॥శే॥లు గుజ్జుల లక్షీ మ్రదేవమ్మ , గుజ్జుల పెంటయ్య లోక్ ల స్మారకార్థం తనకు చెందిన అర్థ ఎకరా స్థలాన్ని (దాదాపు రూ.30 లక్షల విలువ గల) పాఠశాల శాశ్వత భవనం నిర్మాణార్థం దానపూర్వకంగా అందజేయగా, పాలమూరు విభాగ స్థాయి కమిటీ, వనపర్తి కమిటీ సభ్యులు గుజ్జుల మాధవి అశోక్ కుమార్‌లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భగవంతు (రిటైర్డ్ టీచర్), సత్యనారాయణ (డిగ్రీ కాలేజ్ సీనియర్ అసిస్టెంట్), అశ్విని నందకుమార్ (బిల్డర్) తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పాలనలో బహుజనులకు రక్షణ కరువు

**పాలన చేతకాకుంటే ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి**

**బీసీ పసిబిడ్డ ప్రాణాలు తీసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి**

**బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**



**ధన్వాడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో బహుజనుల ప్రాణాలకు రక్షణ లేదని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మూడు నెలల బీసీ చాకలి బిడ్డ ప్రాణాలు బలిగొన్న ఆధిపత్య వర్గాల వ్యక్తులను కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని పాలించడం రేవంత్ రెడ్డికి చేతకాకుంటే తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.హోమ్ శాఖను తన వద్దే పెట్టుకొని పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డికి రాష్ట్రంలో బహుజన కులాల వ్యక్తులపై దాడులు,దౌర్జన్యాలు జరుగుతుంటే ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు.బాధిత కుటుంబానికి ప్రత్యేక ఆర్థిక సహాయం చేసి రక్షణ కల్పించాలన్నారు. రాబోయే రోజుల్లో బహుజన సమాజం ఏకమై దొరల పాలనను అంతమొందించడం ఖాయమన్నారు.



స్వామివారికి అభిషేక పూజలు నిర్వహిస్తున్న డి. కుమారస్వామి దంపతులు

# అలంపూర్ ఆలయాలను దర్శించుకున్న కేంద్ర మంత్రి

**అలంపూర్ ఫిబ్రవరి 22, ప్రభాతవర్త :** కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్. డి. కుమారస్వామి దంపతులు ఆదివారం అలంపూర్ ఆలయాలను సందర్శించారు. అలంపూర్ లోని హరిత హోటల్ వద్ద గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, తదితరులు మంత్రి కుమారస్వామిని శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అక్కడి నుంచి నేరుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర – మిగతా3లో..

# ఘనంగా పెద్ద రథోత్సవం



**వెల్దండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా విరజిల్లుతున్న గుండాల అంబరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మహాశి వరాత్రి నుండి ప్రారంభమై 15 రోజుల పాటు అంగ రంగ వైభ వంగా కన్నుల పండవగా కొనసాగనున్నాయి. ఆదివారం తెల్లవా రుజామున పెద్ద రథోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున హాజర య్యారు. పెద్ద రథోత్సవం వద్ద స్వామివారికి పూజలను చైర్మన్ సందీప్ రెడ్డి, సర్పంచ్ శిరీష వెంకటయ్య, ఆలయ ఈవో ప్రసా ద్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించి కుంభం పోసి స్వామివారిని రథోత్సవంపై ఆసీనులను చేసి పూజా కార్యక్రమాలు పూర్తయిన తర్వాత భక్తులు పెద్ద రథోత్సవాన్ని గాలిగోపురం చుట్టూ తిప్పి తిరిగి స్థానానికి తీసుకొచ్చారు. ఏ లాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ రఘువీర్ రెడ్డి, ఎస్సై కురుమూర్తిల ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శివప్రసాద్ శర్మ, సంతోష్ శర్మ, నరహరి శర్మ, కృష్ణయ్య శర్మ, వీరేశం శర్మ, సురేష్ శర్మతో పాటు తదితరులు ఉన్నారు.

# శిక్ష పడాల్సిందే..

- కందనూలును కుదిపేసిన కుమ్మెర ఘటన..
- చిన్నారి చావుకు, దాడికి బాధ్యులైన అగ్రకులస్తులపై చర్యలకు డిమాండ్
- ఆందోళనలో పాల్గొన్న విశారదన్ మహరాజ్, తీన్మార్ మల్లన్న, మర్రి జనార్దన్ రెడ్డి
- నాగర్‌కర్నూల్‌లో రెండు రోజులుగా రాస్తారోకోలతో ఉద్రిక్తత
- పోలీసులతో ప్రజా సంఘాలు కుల సంఘాల నాయకుల తీవ్ర వాగ్వి వాదం
- అధికార పార్టీ అండతో అఘాయిత్యాలు
- నిందితులపై కేసులు నమోదు చేశాం : డి.ఎస్.పి శ్రీనివాస్



మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** కుమ్మెర జాతర సందర్భంగా దైవదర్శనానికి వెళ్లిన బీసీ,ఎస్సీ కులస్తులను అవమానించి దాడి చేసి రెండు నెలల చిన్నారి మృతికి కారణమైన అగ్రవర్ణ కులస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ రెండు రోజులుగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రాస్తారోకో లతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. వివరాల్లోకి వెళ్తే.. నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కుమ్మెర గ్రామంలో ఈనెల 18న అదే గ్రామానికి చెందిన చాకలి గణేష్ కుటుంబ సభ్యులు జాతర సందర్భంగా దైవదర్శనానికి వెళ్లారు. దైవ దర్శనం చేసుకోవడానికి రూ.100 చొప్పున చెల్లించాలని శ్రీనివాస్ రెడ్డి కోరడంతో అక్కడ వాగ్వివాదం చోటుచేసుకుంది. దర్శనం చేసుకోకుండానే చాకలి గణేష్ కుటుంబం ఇంటికి వెళ్లిపోయారు. గణేష్ కు జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులు చెప్పడంతో అతను సోషల్ మీడియా ద్వారా దేవాలయం వద్ద జరిగిన తీరును ఎండగట్టడం జరిగింది. తదుపరి దేవాలయం వద్దకు వెళ్లి తమ కుటుంబాన్ని దర్శనం చేసుకోకుండా బండ బూతులు తిడుతూ కుల ప్రస్తావనతో గణేష్ భార్య దళితురాలని తెలిసి కులం పేరుతో దూషించారని గణేష్ నిలదీయడంతో ఎనిమిది మంది కొబ్బరికాయల దుకాణంలో బంధించి మూడు గంటల పాటు దాడికి పాల్పడినట్లు బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సైతం వైరల్ కావడంతో ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దాడి సమయంలో రెండు నెలల కూతురుకు కూడా గాయాలు కావడంతో అస్వస్థతకు గురై శనివారం ఉదయం మృతి చెందింది. దీంతో ఈ ఘటన మరింత ఉద్రిక్తంగా మారింది.

ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో రాష్ట్రస్థాయి దళిత నాయకులు విశారదన్ మహరాజ్ శనివారం ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు చేరుకొని విషయాన్ని పోలీసులతో చర్చించి బాధితుల పట్ల ఎందుకు నిరక్ష్యం వహిస్తున్నారని అగ్రవర్ణ రెడ్డిలను ఎందుకు కాపాడడానికి ప్రయత్నిస్తున్నారని డి.ఎస్.పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ తో తీవ్రస్థాయిలో వాగ్వివాదానికి దిగారు. అగ్రవర్ణాల – మిగతా3లో..

## అధికారుల నిర్లక్ష్యంతో

# పరీక్ష నాలుగు గంటల ఆలస్యం



పరీక్ష కేంద్రం వద్ద వేచి ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు

**కెటిదొడ్డి ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండలాన్ని కి సంబంధించిన ర్యాలంపాడు రిజర్వాయర్ సమీపంలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ క్వార్టర్స్ లో ఉన్న మహాత్మా జ్యోతిరావు బాపులే బాలుర గురుకుల పాఠశాల వేదికగా ఆదివారం జరగాల్సిన గురుకుల ప్రవేశ పరీక్ష నిర్వహణలో తీవ్ర గందరగోళం నెలకొంది. షెడ్యూల్ ప్రకారం ఉదయం 11 గంటలకే ప్రారంభం కావాల్సిన పరీక్ష, మధ్యాహ్నం రెండు గంటలైనా ప్రారంభం కాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వివిధ ప్రాంతాల నుండి తమ పిల్లలను పరీక్షకు తీసుకొచ్చిన తల్లిదండ్రులు, అధికారుల నిరక్ష్య వైఖరిని నిరసిస్తూ పాఠశాల గేటు ముందు బైఠాయించారు. ఎండలో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా నిర్వాహకులు సరైన సమాధానం చెప్పకపోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పరీక్షా పత్రాల పంపిణీలో జాప్యమా లేక సాంకేతిక కారణాలా అన్నది తెలియాల్సి ఉంది. అధికారుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అంటే 11 గంటలకు ప్రారంభం కావలసిన ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభించడం జరిగింది. పరీక్ష పరీక్ష రాయించొద్దని ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు. రంగ ప్రవేశం చేసిన పోలీసులు తల్లిదండ్రులను అడ్డుకొని విద్యార్థులను మూడు గంటలకు పరీక్ష హాల్లోకి పంపించిన దృశ్యం. ఆఫీసర్లకు రక్షణ కల్పించడానికి పోలీసులు అన్యాయానికి గురైన విద్యార్థులకు రక్షణ కల్పించడానికా అంటూ తీవ్రంగా మండిపడిన విద్యార్థుల తల్లిదండ్రులు. ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు బదులుగా మరొక తరగతి సంబంధించిన పరీక్ష పేపరు రావడంతో అధికారులు ఏం చేయాలో తెలియక లోపల సతమతమవుతూ తర్జనభజన అవుతుండగా ఈ సమయంలో విషయం బయట తల్లిదండ్రులకు తెలియడంతో ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి తల్లిదండ్రులను వారిస్తూ విద్యార్థులకు వండిన భోజనాన్ని పరీక్ష రాయడానికివచ్చిన విద్యార్థులకు పెట్టి సమస్యను దారి మళ్లించి మూడు గంటలకు పరీక్ష రాయడానికి విద్యార్థులను లోపలికి పంపించారు విద్యార్థులు పరీక్ష రాసే పేపర్లను గద్వాల వేరే గురుకుల పాఠశాల నుంచి ఇచ్చిన పరీక్ష పేపర్లను జిరాక్స్ చేసి పరీక్ష నిర్వహించినట్లు సమాచారం దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అయితే ఉదయం 11 గంటలకు ఓ విద్యార్థి పరీక్ష కేంద్రానికి రెండు నిమిషాలు లేటుగా వచ్చిన లోపలికి అనుమతించరు కానీ పరీక్షలు మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభించి సాయంత్రం నాలుగు గంటల ఆలస్యం చేసినటువంటి సంబంధించిన అధికారుల పై ఏమి చర్యలు తీసుకుంటారో మీరే చెప్పండి అంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగడం జరిగింది. ఇంత జరుగుతున్న కలెక్టర్ ,విద్యాశాఖ అధికారి, సంబంధిత అధికారి ,తహసిల్దార్, వీళ్ళు ఎవరు కూడాపరీక్షా కేంద్రానికి వచ్చి పరిస్థితి ఏమిటి ఎలా జరిగిందో అని అడిగిన దాఖలాలు లేవు ఉదయం నుంచి తల్లిదండ్రులు ఆకలి కేకలతో అల్లాడుతుంటే పోలీసులు లోపల చెట్ల కింద ఉండనీయ కుండా గేటు బయట ఎండలోనే నిలబెట్టడం జరిగిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ స్పందించాలని ఆక్రందన వ్యక్తం చేయడం జరిగింది.

## మరో పదేళ్లు


# నేనే ఎమ్మెల్యే

## కార్యకర్తలే నా బలం...



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**దేవరకద్ర, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** రానున్న మరో పదేళ్లపాటు దేవరకద్ర నియోజకవర్గానికి నేనే ఎమ్మెల్యేగా కొనసాగుతానని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వా దం, పార్టీ నాయకుల సహకారంతో, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తానని తెలిపారు. కార్యకర్తలే తన బలమని, ధైర్యం తన కార్యకర్తలే అని చెప్పారు. రాబోయే రోజుల్లో మరింత ప్రజాసేవకు కష్టపడి పనిచేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామానికి చెందిన ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన సర్పంచ్ రామాంజనేయులు ఉపసర్పంచ్ పింజరి మోహన్, వార్డ్ నెంబర్లు, బండి రమేష్, కుమ్మరి మనమ్మ, సక్కెర బాలమ్మ, బుడగ జంగం రంగయ్య, కావలి చంద్రకళ, పింజరి మల్లికార్జున్,గ్రామ నాయకులు గోవర్ధన్ రెడ్డి, కొత్త ఉప్పరి ఆంజనేయులు, పెద్ద కాశన్న, కురువ సంఘం అధ్యక్షులు శివ, పెద్ద కురువ రాములు, మాజీ ఉపసర్పంచ్ చంద్రమ్మ యాదయ్య, మామిళ్ళ నరేష్, కుమ్మరి కిషోర్‌తో పాటు పెద్ద ఎత్తున మహిళలు, యువకులు, వెంకటాయపల్లి గ్రామస్తులు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి సాధారంగా ఆహ్వానించిన దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ దేవరకద్ర ప్రాంత అభివృదే తన లక్ష్యమని, రహదారులు విద్యా వైద్య ఉపాధి రంగాల్లో మరిన్ని పనులు చేపడతామని చెప్పారు. ప్రజల నమ్మకానికి తగ్గట్టుగా నిరంతరం సేవ చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో వెంకటాయపల్లి గ్రామానికి, దేవరకద్ర నియోజకవర్గానికి అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జిఎంఆర్ పెద్ద ఎత్తున నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు నచ్చి, అభివృద్ధిలో భాగస్వాములు అవ్వాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరామని వెంకటాయపల్లి గ్రామానికి చెందిన ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన సర్పంచ్ రామాంజనేయులు, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, వెంకటా పల్లి గ్రామస్తులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వెంకటాయ పల్లి సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన దృశ్యం



చిన్నారులు నమస్కరిస్తూ ఎమ్మెల్యేతో..



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## గిరిజన ఆరాధ్య దైవం

# సంతు సేవాలాల్

- సామాజిక సంస్కరణకు ఆధ్యుడు సేవాలాల్ మహారాజ్
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** సంతు సేవాలాల్ మహారాజ్ సామాజిక సంస్కరణలకు ఆధ్యుడని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని హరిహరటౌన్ షిప్ వద్ద సంతు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారా జాతికే కాదు, యావత్తు ఇతర కులాలకు ఆదర్శ పురుషుడిగా సేవాలాల్‌ను కొనియాడారు. బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారన్నారు. బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుందని పేర్కొంటూ సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారనీ పేర్కొంటూ ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడిలు అరికట్టడం, క్షేత్రధర్మాన్ని రక్షించడం మొదలైనవి చేశారన్నారు. అంతకు ముందే సేవాలాల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు 0లర్పించారు. ఎమ్మెల్యేతో పాటు పలువురు ప్రముకులను బంజార సోదరులు తమ సాంస్కృతి సంప్రదాయ ప్రకారం సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ విద్యా కమిషన్ మెంబర్ డాక్టర్ చారకొండ వెంకటేష్, సీఈవో వేణుగోపాల్ రెడ్డి, కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ యాదవ్, కల్వకుర్తి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కౌన్సిలర్లు, కల్వకుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు బంజారా సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మాజీ జడ్పిటిసి బాల కిష్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి జూపల్లి

**చిన్నంబావి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** మండలంలోని వెల్లటూరు గ్రామంలో గతవారం రోజుల క్రితం గ్రామంలో మరణించిన మాజీ జడ్పీటీసీ పరమాల్ల బాలకిష్టయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి మనోధైరం కల్పిస్తూ, బాలకిష్టయ్యతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేయడం జరిగింది.అదే గ్రామానికి చెందిన ఆకుల నరసింహ గుండె పోటుతో మరణించగా వారి కుటుంబాన్నీ పరామర్శించడం జరిగింది. ఇటీవల మల్లీశ్వరి అనే మహిళ పంటపొలానికి పురుగు మందులు పిచికారి చేసిన తర్వాత ఎండ తీవ్రత వల్ల శ్వాస సంబంధిత ఇబ్బంది – మిగతా3లో..

### కేటీఆర్‌ను కలవడానికి పాదయాత్రగా

## బయలుదేరిన కావలి రామ్ చందర్

**కోయిలకొండ ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** కోయిలకొండ మండలం అంకిళ్ల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి వీరాభిమాని కావలి రామ్ చందర్ టిఆర్ఎస్ పార్టీపై ఉన్న అభిమానంతో రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలవడానికి హైదరాబాద కు పాదయాత్రగా ఆదివారం తన సొంత గ్రామమైన అంకిళ్ల నుంచి బయలుదేరి కోయిలకొండ మండల కేంద్రానికి చేరుకోగానే కోయిలకొండ టిఆర్ఎస్ ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాదయాత్రగా బయలుదేరుతున్న కావలి రామ్ చందర్ కు స్వాగతం పలికారు. స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో ఆయనకు పూలమాలతో, శాలువాతో సన్మానం చేసి ఆది ఆంజనేయ స్వామి దేవాలయంలో పాదయాత్ర సాఫీగా సాగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కే రాజు, టీవీ ఖ జ, పానుగంటి నాగేష్, పి లక్ష్మీ నారాయణ గౌడ్, మోహిన్ ఖాన్, మంగలి భరత్ కుమార్, జమాల్ పూర్ మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, పులి నరసింహులు, శివ గౌడ్,, గువ్వ కురుమయ్య, సోహెల్, వార్డు మెంబర్ రవి, టీవీ రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్రగా బయలుదేరిన రామచందర్ ను సన్మానిస్తున్న దృశ్యం

## నాగర్‌కర్నూల్ ఘటనపై ఆగ్రహం

**నారాయణపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ కళాభవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అంబేద్కర్ సంఘం కార్యదర్శి కొండన్ భరత్, జోగిని వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ హాజమ్మ, మాజీ మండల అధ్యక్షులు దశరథ్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో జరిగిన దాడి ఘటనను తీవ్రంగా ఖండించారు బీసీ చాకలి కులానికి చెందిన గణేష్, చంద్రకళ, మోనికలు టికెట్ లేకుండా దేవాలయంలోకి ప్రవేశించారనే కారణంతో అదే గ్రామ సర్పంచ్ తూకారాం రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డి తదితరులు కలిసి వారిపై దారుణంగా దాడి చేశారని ఆరోపించారు. ఈ దాడిలో రెండు నెలల పసిబిడ్డను కాళ్లతో తన్ని చంపడం అమానుష చర్యగా పేర్కొన్నారు. ఈ ఘటనలో నిందితులపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం చట్టం అందరికీ సమానమని, నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు నరసింహులు, హనుమంతు, తిమ్మప్ప, నాగరాజు తదితర యువకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

## సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జైపాల్ రెడ్డిని సన్మానించిన రెడ్డి సేవా సమితి నాయకులు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** అచ్చంపేట జూనియర్ సివిల్ కోర్టు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జైపాల్ రెడ్డిని ఆదివారం పట్టణంలోని రెడ్డి భవన్‌లో రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉప్పునుంతల మండలం వెల్టూర్ గ్రామానికి చెందిన జైపాల్ రెడ్డి ప్రస్తుతం అచ్చంపేట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సెకండ్ కార్డ్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రెడ్డి సేవా సమితి నాయకులు జడ్జిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు కసి రెడ్డి రామకృష్ణారెడ్డి , ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



అచ్చంపేట జూనియర్ సివిల్ కోర్టు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జైపాల్ రెడ్డిని సన్మానిస్తున్న రెడ్డి సంఘం నాయకులు

## శుభకార్యాల్లో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ


**భూత్పూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ఆదివారం భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని ఐదోవార్డు బీజేపీ నాయకుడు మహానంది కూతురు వివాహ రిసెప్షన్, ఆరో వార్డు కు చెందిన బీజేపీ నాయకుడు పండు సోదరుని వివాహ రిసెప్షన్‌లో పాల్గొని నూతన వధూవరుల్ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంటరీ కన్వీనర్ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి, ఆరోవార్డు బీజేపీ కౌన్సిలర్ కెంద్యాల శ్రీనివాసులు, ఏడో వార్డు కౌన్సిలర్ లతతో పాటు నాయకులు రాజగోపాల్‌రెడ్డి, ఎండీ ఫారూక్, భూత్పూర్ బీజేపీ అధ్యక్షుడు గూటం శ్రీను, గంగాపురం శ్రీనివాసులు ఇతర నాయకులు పాల్గొన్నారు.



శుభకార్యాల్లో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ

## వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం కొత్తమొల్గర గ్రామానికి చెందిన మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్ కుమారుడి రిసెప్షన్ ఆదివారం కొత్తమొల్గరలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ భూత్పూర్ మండల అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డితో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, పొన్నకల్ మహిమూద్, రామేశ్వరరావు, అంజనేయులు నాయక్, రాములా థోడ్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తమొల్గరలో నర్సింహులుగౌడ్ కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరైన మాజీ ఎమ్మెల్యే ఆల

## నిందితులను శిక్షించాలి

### కుమ్మెర ఘటనపై మహబూబ్‌నగర్‌లో నిరసన

**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కులస్తులపై రెడ్డి కులస్తులు జరిపిన దాడికి నిరసనగా మహబూబ్‌నగర్‌లోని తెలంగాణ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. రజక సంఘం పట్టణ అధ్యక్షుడు చిట్లపల్లి దుర్గేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అగ్ర వర్ణ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడితే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాసులు మాట్లాడుతూ రెడ్డి అహంకార ధోరణికి ఇది నిదర్శనమని, ఓట్లు మాత్రం మావి అధికారం మీద అని ప్రశ్నిస్తూ నిందితులను కఠినంగా శిక్షించి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ గౌరవ అధ్యక్షులు శివార్షక విజయ కుమార్, ఎంబీసీ నాయకులు శేఖరాచారి, బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్‌సాగర్, గౌరవ అధ్యక్షులు నాగరాజు, పాండు, జాయింట్ సెక్రెటరీ కిషోర్, నగేష్, ఉపాధ్యక్షులు గంగన్న, వెంకటయ్య, రవి, కాశప్ప, నర్సింలు, అంజి, హాజీ బాబు, శేఖర్, రమేష్, శీను పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న రజక సంఘాల నాయకులు

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ సొంతింటి కల సహకారం

### ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు హాజరై నూతన వస్త్రాలు అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**అడ్డాకుల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** నిరుపేదల కుటుంబాల ఆర్థిక స్తోమత సరిగ్గా లేక సొంత ఇల్లు నిర్మించుకోలేక కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో నానా అవస్థలు పడుతున్న నిరుపేదల సొంతింటి కల నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సహకారం అవుతుందని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు ఆదివారం నాడు వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండల పరిధిలోని కన్మనూర్ గ్రామానికి చెందిన నంది మహేశ్వరి రమేష్ ఆస్కాని సత్యమ్మ కృష్ణయ్య ఆస్కాని లక్ష్మమ్మచంద్రయ్య నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి హాజరై దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి నేడు మా ఇంటి పెద్దన్నల చీర సారె అందిస్తున్న మిమ్మల్ని మీ ప్రభుత్వాన్ని భగవంతుడు ఎల్లప్పుడూ చల్లగా చూడాలని హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం బలీదుపల్లి గ్రామానికి చెందిన కరుణ మన్యం ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరై నూతన వస్త్రాలు అందించారు. అదే గ్రామానికి చెందిన వంకని లక్ష్మీ చెన్నయ్య ఇంద్రమ్మ ఇంటికి గృహనిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం పెద్ద మునుగల్ చెడు గ్రామానికి చెందిన చుక్క చెన్నమ్మ బాలయ్య ఇందిరమ్మ దామోదర్రెడ్డి ఇంటిగృహ ప్రవేశాలకు హాజరై ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలు అందజేశారు. సొంత ఇంటి కల నెరవేరక ఇబ్బందులు ఎదుర్కొం టున్న నిరుపేదలకు నేడు కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యంలో అర్హత ఉన్న ప్రతి పేదవాడికి ఐదు లక్షల రూపా యలతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎల్లవేళలా అండదండగా ఉండాలని లబ్ధిదారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, బలీదుపల్లి గ్రామ సర్పంచ్ కోట్ల కరుణాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ ఎర్రజమ్మని రాధా శివ, మాజీ ఎంపి టిసి వెంకట్రాంరెడ్డి, కన్మనూరు మాజీ సర్పంచ్ అగ్గిరాములు, ప్రశాంత్ కుమార్ రెడ్డి, సురేష్ శాస్త్రి, అంజల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మన్నెపురెడ్డి, దేవరాజుయాదవ్, అరవిందరెడ్డి, పెద్దమునగల్‌చెడు గ్రామ సర్పంచు చిట్టిబాబు, సంజీవరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



దంపతులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

## ఆత్మ నియంత్రణ, సహనం, మానవతా విలువలకు నిదర్శనం రంజాన్ మాసం

**ఉప్పునుంతల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** ముస్లిం సమాజానికి అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభమైంది. పవిత్ర గ్రంథమైన ఖురాన్ అవతరించిన మాసంగా రంజాన్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఈ మాసంలో ఉపవాసాలు (రోజా), ప్రత్యేక ప్రార్థనలు, దానధర్మాలు ముస్లింల జీవన విధానంలో కీలక భాగంగా మారతాయి. రంజాన్ మాసం ప్రారంభంతో గ్రామీణ ప్రాంత మసీదులు ప్రత్యేక ప్రార్థనలతో కళకళలాడుతున్నాయి. ముఖ్యంగా తరావీహ్ ప్రార్థనలకు విశేష స్పందన లభిస్తోంది. రాత్రివేళ ఇఫ్తార్ అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో ప్రార్థనలకు హాజరవుతూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. రంజాన్ మాసంలో ఉదయం ఫజర్ ప్రార్థనకు ముందే సేహరీ భోజనం చేసి, సూర్యాస్తమయం వరకు ఉపవాసం పాటిస్తారు. సూర్యాస్తమయంతో ఇఫ్తార్ ద్వారా ఉపవాస విరమణ జరుగుతుంది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులు కలుసుకుని భోజనం చేయడం ఆనవాయితీ. పేదలకు దానం చేయడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం రంజాన్ మాసంలో ముఖ్యమైన ఆచారం. అనేక స్వచ్ఛంద సంస్థలు రహదారుల పక్కన ఇఫ్తార్ కేంద్రాలను ఏర్పాటు చేసి ఉపవాసం పాటిస్తున్న వారికి ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్నాయి. ఇఫ్తార్ వేళల్లో నగర ప్రాంతాలు సందడిగా మారాయి. హలీం, ఖర్జూరాలు, పండ్లు వంటి సంప్రదాయ వంటకాలతో దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. వ్యాపారులు రంజాన్ మాసంతో తమ ఉపాధి పెరుగుతుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రంజాన్ మాసం కేవలం ఉపవాసాల కాలమే కాకుండాఆత్మశుద్ధి, సహనం, మానవతా విలువలను పెంపొందించుకునే పవిత్ర కాలమని మతపెద్దలు సూచిస్తున్నారు.



ఉప్పునుంతల మజీద్ ఆవరణలో ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు

## అతి పెద్ద ప్రజాస్వామిక పార్టీ బీజేపీ

### బిజెపి రాష్ట్ర కార్యదర్శి, ప్రశిక్షణ కమిటీ సభ్యులు ఓ.శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రశిక్షన కమిటీ సభ్యులు ఓ.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రశిక్షణ కార్యశాల నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న పార్టీలలో కమ్యూనిస్టు పార్టీ ఒక డిక్టేటర్ డిక్టేటర్ పార్టీ అని, ఇస్లామిక్ పార్టీ ఇస్లాంను అనుసరించే వారికి మాత్రమే ప్రాధాన్యమిస్తుందన్నారు. ఒక భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక పార్టీగా ఉంటూ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. భారతీయ జనతా పార్టీలో ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి కొత్త కమిటీలను ఏర్పాటు, ప్రశిక్షణ తరగతులు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అందులో సమాజంలో వచ్చిన మార్పులను గురించి కొత్త ఆలోచనలతో పార్టీ శ్రేణులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రశిక్షణ కార్యశాలలో జిల్లా అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, 53 వ డివిజన్ కార్పొరేటర్ నాగిలి రమేష్ కుమార్, 25 వ డివిజన్ కార్పొరేటర్ పాండు రంగారెడ్డి, ప్రశిక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ పోతుల రాజేందర్ రెడ్డి ,కో కన్వీనర్ సాహితి రెడ్డి ,సీనియర్ నాయకులు కృష్ణవర్ధన్ రెడ్డి, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ కే సతీష్ కుమార్, మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు , జిల్లా స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాస్ రెడ్డి

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి : ఎస్ఐ

**నారాయణపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ డా వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని సావర్కర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై సూచనలు అందించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి వాహనదారుడి బాధ్యత ముఖ్యమని ఎస్ఐ తెలిపారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించడం అవసరమని చెప్పారు. డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామ ని స్పష్టం చేశారు. అధిక వేగం, రాంగ్ రూట్, మైనర్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలు ప్రమాదాలకు కారణమని తెలిపారు. వాహన పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి రోడ్డు ప్రమాదాల నివారణకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.




రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

## సొంతింటి కల నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం

### లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం ఎమ్మెల్యే సతీమణి కవితా మధుసూదన్ రెడ్డి

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం నెరవేర్చిందని దేవరకద్ర ఎమ్మెల్యే సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని ధమగ్నాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పూర్తిచేసుకుని గృహప్రవేశం చేసుకున్న అయ్యప్ప, గొల్ల గోవిందు, గొల్ల చంద్రన్న, వడ్ల కృష్ణయ్య లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారికి నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఇల్లులేని నిరుపేదల గుండెల్లో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. గతం టిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ గృహాల పథకంలో గూడు లేని పేదలకు ఇందిర మ్మ ఇండ్లు మంజూరు చేసి ఇళ్లను పూర్తి చేసుకున్న లబ్ధిదారులు గృహప్రవేశం చేసుకొని ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నూతన వస్త్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి

## పుట్టు చీర పుట్టు పంచ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**శ్రీరంగాపూర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** ఆదివారం శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన మహేష్ గౌడ్ కూతురు పుట్టు చీర పుట్టు పంచ కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహించడం జరిగింది. పుట్టు చీర పుట్టు పంచ కార్యక్రమానికి శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి చర్ల శ్రీహరి, రాజు, రామ్ చందర్ యాదవ్, బోలమోని విష్ణు, బహుజన రమేష్, ఆంజనేయులు, శ్రీరాములు, పసుల యాదగిరి, టైలర్ అంజి, పసుల వెంకటేష్, పశువుల రాజ వర్ధన్ తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులకు మహేష్ గౌడు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



పుట్టుచీర కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

## నూతన కౌన్సిలర్‌కు ఘన సన్మానం



కౌన్సిలర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**నారాయణపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణంలోని 8వ వార్డు నుండి నూతనంగా కౌన్సిలర్‌గా ఎన్నికైన కందెన్ పల్లి సత్యమ్మని బాలాజీనగర్ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాట్లాడిన కందెన్ పల్లి సత్యమ్మ బాలాజీనగర్ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని తెలిపారు. ముఖ్యంగా రోడ్డు సమస్యను త్వరలోనే పరిష్కరిసానని హామీ ఇచ్చారు. అదనంగా తాగునీరు, కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రజల సహకారంతో వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన్ లక్ష్మణ్, గొల్ల లక్ష్మణ్, షాష, కుర్వ మనోజ్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై అభినందనలు తెలిపారు.

## ధన్వాడ మండల కేంద్రంలో రజకుల ధర్నా

### ధన్వాడలో రజకుల ఆందోళన, ఏఎస్ఐకి వినతి పత్రం



ధర్నా నిర్వహిస్తున్న రజకులు

**ధన్వాడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో రజకులపై జరిగిన దాడిని ఖండిస్తూ ధన్వాడ మండల కేంద్రంలో ఆదివారం రజక కులస్థులు, బహుజన సమాజ్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఏఎస్ఐ ముస్తఫా అలీకి వినతిపత్రం అందజేశారు. బాధితులకు న్యాయం చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శేఖర్, పట్టణ అధ్యక్షులు బాలయ్య తీలేరు, బాలరాజ్, బాలయ్య, జగదీష్, చెన్నప్ప, బాలకృష్ణప్ప, కురుమప్పతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## శాలి వాహన సంఘం అధ్యక్షుడిగా జంగయ్య ఎన్నిక



అచ్చంపేట శాలివాహన సంఘం కార్యవర్గం ఎన్నిక

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** అచ్చంపేట పట్టణంలో ఆదివారం శాలివాహన ( కుమ్మరి) సంఘం అధ్యక్షుడిగా మదనాగుల జంగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఎలిమినేటి పర్వతాలు, కోశాధికారిగా మదనాగుల భాస్కర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం సభ్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## మన్‌కీ బాత్ కార్యక్రమం



మన్ కీ బాత్ కార్యక్రమంలో నాయకులు

**జడ్చర్ల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** నరేంద్రమోడీ 131వ ఎపిసోడ్ మాన్‌కి బాత్ కార్యక్రమం 211, 212 బూతులలో లింగంపేట్ గ్రామంలో ఓబీసీ మండలాధ్యక్షులు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మన్‌కి బాత్ మండల్ కన్వీనర్ మహేష్ యాదవ్ గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మోహన్ నాయక్, మండల ఉపాధ్యక్షులు కాశన్న, మండల కార్యదర్శి ఈశ్వర్, రమేష్ ముదిరాజ్, ధనుంజయ్, శివకుమార్, సంతోష్, చెన్నయ్య, చందు కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నూతన కౌన్సిలర్లకు ఘన సన్మానం

**నారాయణపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇటీవల భారత్ రాష్ట్ర సమితి పార్టీ నుండి నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. 3వ వార్డు నుండి ఎన్నికైన కాకర్ల నారాయణమ్మ, 7వ వార్డు నుండి ఎన్నికైన భరత్ గార్లను మాజీశాసనసభ్యులు, జిల్లా పార్టీ అధ్యక్షులు ఎస్. రాజేందర్ రెడ్డి శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకొని వార్డు అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేయాలని, పార్టీ బలోపేతానికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు విజయ సాగర్, కన్నా జగదీష్, రామ్ రెడ్డి, పోయ లక్ష్మణ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



కౌన్సిలర్‌లను సన్మానిస్తున్న దృశ్యం

## దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**మాలల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు**

**దామరగిద్ద, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర మల్లన్న జాతరలో అమానుష ఘటన చోటుచేసుకుంది. మల్లన్న స్వామి దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని కొందరు నిర్వాహకులు అడ్డుకుని దారుణంగా దాడి చేసిన ఘటన తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తోంది. దేవుడి దర్శనం చేసుకోవడానికి వచ్చిన కుటుంబాన్ని గుడిలోకి అనుమతించకుండా, ప్రశ్నించగా చాకలి చంద్రకళ, ఆమె కుమారుడు గణేష్, కోడలు, కూతురిపై బూతులు తిడుతూ దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో రెండు నెలల చిన్నారిని కాలితో తన్నడంతో తీవ్రగాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేయడానికి వెళ్లిన బాధితులను పోలీసులు పట్టించుకోలేదని, నిందితులు కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రకుల వ్యక్తులని కంప్లైంట్ స్వీకరించలేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పైగా బాధితులనే బెదిరించారని కుటుంబ సభ్యులు వాపోయారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాలల ఐక్య వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హనుమంతు, చిన్నారి మృతికి కారణమైన దాడి దారులపై హత్య కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి తక్షణ రక్షణ కల్పించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కుల అహంకారంతో బీసీలపై దాడి

**నారాయణపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** నాగర్‌కర్నూల్ జిల్లాలో మల్లన్న జాతర సందర్భంగా జరిగిన దారుణ ఘటనను బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండించింది. బీసీ చాకలి (రజక) వర్గానికి చెందిన గణేష్, చంద్రకళ, మౌనికలు గుడిలోకి టికెట్ లేకుండా వెళ్లారనే కారణంతో గ్రామసర్పంచ్ తూకారాం రెడ్డి సహా కొందరు వ్యక్తులు వారిపై దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో రెండు నెలల పసిబిడ్డ మృతి చెందిన ఘటన అత్యంత విషాదకరమని పార్టీ పేర్కొంది. కుల అహంకారంతో అమానుషంగా ప్రవర్తించడం సమాజానికి మచ్చ అని విమర్శించింది నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. బాధిత కుటుంబానికి తక్షణ నష్టపరిహారం, భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరింది. హిందూ సంఘాలు ఈ ఘటనపై స్పందించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చింది. అగ్రవర్ణ పార్టీల్లో పనిచేస్తున్న బీసీ ఎమ్మెల్యేలు, ఎంపీలు మౌనం వీడి స్పందించాలని సూచించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలపై దాడులను సహించబోమని హెచ్చరించింది. బహుజనుల హక్కుల పరిరక్షణ కోసం పార్టీ ఎల్లప్పుడూ పోరాడుతుందని మండల నాయకులు తెలిపారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**కోయిలకొండ ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** కోయిలకొండ మండలం అంకి ళ్ళ గ్రామంలోని ముస్లిం సోదరులకు సిఆర్పిఎఫ్ జవాన్ రాగిరి రాములు ఆదివారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. ఈ ఇఫ్తార్ విందు గ్రామ మైనార్టీ ముస్లిం సోదరుడు సయ్యద్ నయీమ్ బాబా ఆధ్వర్యంలో కొనసాగింది. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ విందు నివ్వడం జరిగిందని సయ్యద్ నయీమ్ బాబా తెలిపారు. పండుగ ల పర్వదినాలను మత సామరస్యం లేకుండా అందరూ జరుపుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కమిటీ మజీద్ అధ్యక్షుడు ఎండి కలీం పాషా, ఉపాధ్యక్షులు సయ్యద్ చాంద్ పాషా, మైనార్టీ కమిటీ సభ్యులు రఫీ, కథలు హుస్సేన్, రహమాన్, మోల్ సాబ్, అబ్దుల్ రహమాన్, సయ్యద్ గౌస్, యాకూబ్ అలీ, ఎండి అలీమ్, రుక్మొద్దీన్,, ఎండి హుస్సేన్ అబ్దుల్ రజాక్, ఎండి ఇబ్రహీం, అబ్బు, మోలాలి తదితరులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందు నిర్వహిస్తున్న దృశ్యం

## సెపక్ తక్రా రాష్ట్రస్థాయి విజేతగా హైదరాబాద్ నిజామాబాద్ టీంలు

**వనపర్తి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** సెకండ్ ఎడిషన్ సీఎం కప్ 2025, 26 సెపక్ తక్రా రాష్ట్రస్థాయి విజేతలుగా హైదరాబాద్ (మెన్), నిజామాబాద్ (వుమెన్)గత మూడు రోజులుగా వనపర్తి జిల్లాలో జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి టి.సుధీర్ కుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్న సీఎం కప్ సెకండ్ ఎడిషన్ 202526, క్రీడా పోటీల్లో భాగంగా వనపర్తి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్న సెపక్ తక్రా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పురుషుల విభాగంలో హైదరాబాద్ ప్రథమ, కొమరం భీమ్ ఆసిఫా బాద్ ద్వితీయ మేడ్చల్ మల్కాజ్‌గిరి తృతీయ స్థానంలో నిలిచాయి. మహిళల విభాగంలో నిజా మాబాద్ ప్రథమ,కామారెడ్డి ద్వితీయ,హైదరాబాద్ తృతీయ స్థానాలలో విజేతలుగా నిలిచారు. విజేతలకు వనపర్తి మున్సిపల్ చైర్మన్ ఎస్ఎల్ఎన్ మాధవి రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎస్‌జిఎఫ్ కార్యదర్శి సురేందర్ రెడ్డి, జిల్లా క్రీడా శాఖ అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం

## మాకు కొండంత అండ

**ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో లబ్ధిదారులు చాకలి రేణుక యాదగిరి**

**జడ్చర్ల,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** తమకు సొంత ఇల్లు లేక ఇన్నేళ్ల పాటు నానా ఇబ్బందులు పడ్డామని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం మాకు కొండంత అండగా ఉందని లబ్ధిదారురాలు రేణుక యాదగిరి అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని 13వ వార్డుకు చెందిన ఐరన్ షాప్ చాకలి రేణుక యాదగిరికి ప్రభుత్వం అండగా ఇందిరమ్మ ఇల్లు పథకంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేయడంతో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని ఆదివారం గృహప్రవేశం చేశారు. సొంత ఇల్లు కల నెరవేరిందని స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ టౌన్ వైస్ ప్రెసిడెంట్ చాగంటి రఘు, 13వ వార్డుకు చెందిన కటిక శేఖర్, తుంగ రఘు, కాంగ్రెస్ పార్టీ ఆదివాసి జిల్లా కన్వీనర్ మూడవత్ రవి పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం చేసిన లబ్ధిదారులు

## ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష

**వెల్దండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**వెల్దండ మండలంలోని గుండాల ఏకలవ్య పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన పరీక్షలకు 324మంది విద్యార్థులకు గాను 298 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 26 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ సుమన్ కుమార్ తెలిపారు. విద్యా ర్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా పరీక్షలు రాసుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.



పరీక్షలు రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

# కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలి

**ఐదు మంది దళిత కౌన్సిలర్లు ఉన్న చైర్మన్, వైస్ చైర్మన్‌గా దళితులు ఎందుకు ఎన్నిక కాబడలేదు**

**దళితులకు పదవులు ఇవ్వక పోవడంపై మిగతా రాజకీయ పార్టీల వైఖరి ప్రకటించాలి: ఏవైపిఎం కేవిపిఎస్**

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** మక్తల్ మున్సిపాలిటీలో 16 మంది కౌన్సిలర్లకుగాను ఐదు మంది కౌన్సిలర్లు దళిత సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నా చైర్మన్ కానీ వైస్ చైర్మన్ పదవి కానీ దళితులకు రాకపోవడంపై అంబేద్కర్ యువజన సంఘం, కుల నిర్మూలన పోరాట సమితి సంఘాలు సంయుక్తంగా సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో అనేకమంది దళిత నాయకులు దళిత ప్రజా సంఘాల వారు, యువకులు ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా చివరి గంట వరకు దళిత సామాజిక వర్గానికి చెందిన వారికే వైస్ చైర్మన్ పదవి వస్తుందని మక్తల్ ప్రజానీకం మొత్తం భావించిందని కుట్రల కారణంగ దళితులకు ఆ పదవి రాకపోవడాన్ని సదస్సులో పాల్గొన్న వారంతా వారు తీవ్రంగా ఖండించారు. 75 సంవత్సరాల గణతంత్ర విధానంలో మక్తల్ లోని అనేక సామాజిక వర్గాలకు సంబంధించిన వారు సర్పంచ్ గాను ఉప సర్పంచ్ ( ఓసి, బీసీ,) లుగా పదవులను పొందారు. మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన వారు కూడా సర్పంచ్ గా ఉప సర్పంచ్ గా కొనసాగారు.18 శాతం గా ఉన్న దళిత సామాజిక వర్గానికి చెందిన వారు ఎవరు కూడా సర్పంచు లేదా ఉపసర్పంచ్ గా ఈనాటి వరకు రాకపోవడాన్ని తీరంగ తప్పుపట్టారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఐదు మంది కౌన్సిలర్‌గా ఉన్న దళిత సామాజిక వర్గానికి కనీసం వైస్ చైర్మన్ పదవి అయినా రాకపోవడాన్ని సదస్సులో పాల్గొన్న వారు అనేకమంది తీవ్రంగా ఖండించారు. అసలు వైస్ చైర్మన్ పదవి దళితులకు కాకుండా వేరే వాళ్లకు ఎందుకు ఇచ్చారో కాంగ్రెస్ పార్టీ సమాధానం చెప్పాలనీ మక్తల్ లోని రాజకీయ పార్టీలు ఆయా పార్టీల నాయకులు దళితులకు ఎందుకు పదవులు ఇవ్వడం లేదనే విషయంపై ఎందుకు స్పందించడం లేదని వారు ఆ సహనం వ్యక్తం చేశారు. దళిత వ్యతిరేక వైఖరి కలిగి ఉంటే ప్రకటించాలి లేదా మీ మౌనం దళిత వ్యతిరేక వైఖరికి నిదర్శనంగా భావించాల్సి ఉంటుందని సదస్సులో పాల్గొన్న వారంతా డిమాండ్ చేశారు. వాస్తవానికి పీడత ప్రజానికం మొత్తంగా రాజకీయ ప్రాతినిధ్యం కొరకే కాకుండా రాజ్యాధికారం కోసం పోరాడవలసి ఉందని వివిధ సంఘాలకు సంబంధించిన నాయకులు పేర్కొనడం జరిగిందనీ దళితులు వెనుకబడిన కులాల ప్రజలు మొత్తంగా పీడిత ప్రజలు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో వాటాకై పోరాడవలసి ఉందని సదస్సు పిలుపునిచ్చింది. దళితులకు కనీసం వైస్ చైర్మన్ పదవి ఎందుకు ఇవ్వలేదో కాంగ్రెస్ పార్టీ జవాబు చెప్పవలసి ఉందని సదస్సు తీర్మానించింది. ఈ సదస్సులో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు డి చంద్రశేఖర్, పుడమి ఫౌండేషన్ నాయకులు వెంకటపతి, రవి, పెరియార్ సంఘం నాయకులు అక్షయ్ కుమార్, కార్మిక సంఘం నాయకులు కిరణ్, రైతు కూలి సంఘం నాయకులు భగవంతు, ఎమ్మార్పీఎస్ నాయకులు జీర్గల్ నాగేష్, కెవిపిఎస్ నాయకులు కమ్మరి నారాయణ, కొల్మి రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోలపల్లి నారాయణ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బ్యాగరి శ్రీహరి, గొల్లపల్లి నాగేష్ తదితరులు ప్రసంగించారు.



మాట్లాడుతున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

# అలంపూర్ ఆలయాలను దర్శించుకున్న కేంద్ర మంత్రి

(మొదటి పేజీ తరువాయి)

స్వామి ఆలయానికి చేరుకున్నారు. కేంద్ర మంత్రి కుమారస్వామి దంపతులకు అర్చకులు మేల తాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి దంపతులు ఆలయంలో వినాయకుని దర్శించుకుని స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు కేంద్ర మంత్రి కుమారస్వామి దంపతులకు వేద ఆశీర్వచనం చేసి, శేష వస్త్రంతో సన్మానించారు. స్వామి, అమ్మవారి చిత్రపటాలను, ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కుమారస్వామి మాట్లాడుతూ అలంపూర్ ఆలయాల దర్శనానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. జోగులాంబ అమ్మవారి అనుగ్రహంతో అలంపూర్ ఆలయాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి అలంపూర్ కు పెద్ద సంఖ్యలో భక్తులు దర్శనానికి వస్తుండడంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా చూస్తామన్నారు. ఆలయానికి మొదటిసారి రావడం జరిగిందని, అమ్మవారి దర్శనానికి మరోసారి వస్తామని పేర్కొన్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎస్పి శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య, ఆర్డీవో శ్రీనివాసరావు, ఆలయ ఈవో దీప్తి, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



హారతి తీసుకుంటున్న పరిశ్రమల శాఖ మంత్రి

# తాండలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే

**సాంప్రదాయ నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికిన మహిళలు**

**శ్రీరంగాపూర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామ అనుసంధాన తాండలో భాగ్యమ్మ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు తుడిమేగారెడ్డి ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మొట్టమొదటి సారిగా తమ తాండకు వచ్చిన ఎమ్మెల్యేకి తాండవాసులు డప్పు వాయిద్యాల మధ్యన సాంప్రదాయ నృత్యాలు చేస్తూ పూల వర్షం కురిపిస్తూ ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం భాగ్యమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భాగ్యమ్మ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మాకు సొంత ఇల్లు లేదని అడవి ప్రాంతంలో ఉండే మా ఇంట్లోకి పాములు తేలు వస్తున్నాయని ఇల్లు మంజూరు చేయాలని గత ప్రభుత్వంలో పదేపదే మాకు ఇల్లు ఇప్పించండి అని మొరపెట్టుకున్న అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకోలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని ఐదు లక్షల రూపాయలు రావడంతో తాము నూతన గృహాన్ని నిర్మించుకొని నేడు గృహప్రవేశం చేసుకుంటున్నామని భాగ్యం తెలిపింది. నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు హాజరవుతూ ఆ ఇంటి పెద్ద కొడుకులా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న దంపతులకు నూతన వస్త్రాలు అందిస్తున్న వనపర్తి శాసనసభ్యులు మెగా రెడ్డికి భాగ్యమ్మ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



దంపతులకు నూతన వస్త్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

# మంత్రి వాకిటి శ్రీహరి అండతో 16 వార్డు అభివృద్ధికి కృషి

**మున్సిపల్ వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని**

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా మత్స్య శాఖ మంత్రి డా.వాకిటి శ్రీహరి ఆశీస్సులతో మఖ్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని తెలిపారు. డిగ్రీ చదువుతున్న తనకు వార్డు కౌన్సిలర్ టికెట్ ఇవ్వడంతో పాటు తన విజయానికి అన్ని విధాలా సహకరించిన మంత్రి వాకిటి శ్రీహరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేసి, అందరి విజయానికి తోడ్పాటు అందించిన మంత్రి వాకిటి శ్రీహరి చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. మఖ్తల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన తన తండ్రి రవికుమార్ సేవలను గుర్తించి తనకు టికెట్ ఇచ్చారని, గత పదేళ్లుగా బీఆర్ఎస్ పాలనలో పట్టణ అభివృద్ధి కుంటుపడిందని వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని విమర్శించారు. 16వ వార్డులో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా తయారైందని వాపోయారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సీసీ రోడ్లు ప్రారంభించామని, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాలు సైతం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు అందరి సహకారంతో వార్డు అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటు పడుతున్న మంత్రి వాకిటి శ్రీహరికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.




అల్కూరి పావని

# శిక్ష పడాల్సిందే..

మొదటి పేజీ తరువాయి భాగం..

వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాధితుల పైన కేసు నమోదు చేస్తారా అంటూ ఆగ్రహించారు. అనంతరం బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని శనివారం రాత్రి 11గంటల వరకు సుమారు 7 గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాలు ప్రజా సంఘాల నాయకులు పోలీసులతో తీవ్రస్థాయిలో వాగ్వాదానికి దిగారు. పోలీసులు బాధితుల న్యాయం చేస్తామని ఎనిమిది మందిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సీ ఎస్టీ చట్టం కింద కేసులు నమోదు చేసి శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. ఆందోళనలో మర్రి జనార్దన్‌రెడ్డి,మల్లన్న

ఆదివారం ఉదయం బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులు, వివిధ దళిత, బిసి, ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి శ్రీనివాస్ ను కలిసి కుమ్మెర బాధితులను ఆదుకోవాలని నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసుల తీరు ఏకపక్షంగా ఉందని అధికార పార్టీ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిల కుటుంబీకులు కావడం వల్లే కుమ్మెరలో దాడి చేసిన అగ్రవర్ణాలను కాపాడుతున్నారని తీన్మార్ మల్లన్న తీవ్రస్థాయిలో డిఎస్పి తో వాగ్వివాదానికి దిగారు. బాధితులు ఫిర్యాదు చేస్తే కోర్టు అనుమతితో పోస్టుమార్టం రిపోర్టు తర్వాత కేసులు చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని డిఎస్పి ని కలిసిన నాయకులు అన్నారు. నిందితులు కౌంటర్ కేసు పెడితే వెంటనే వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసుల తీరు నిందితులను కొమ్ముకాస్తున్న విధంగా ఉందని తీవ్రస్థాయిలో దుయ్యబట్టారు. 8 మంది పై దాడి, హత్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని పట్టుబట్టారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేయగా ఇప్పటికే నలుగురిని అరెస్ట్ చేసినట్లు డిఎస్పి వారి దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచ్ తుకారం సమక్షంలోనే దాడి జరిగిందని అతని కుమారుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎనిమిది మంది దాడి చేయడం జరిగిందని వారందరిపై ఈ సెక్షన్ల కింద కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కోర్టు అనుమతి పోస్టుమార్టం రిపోర్ట్ తర్వాతే శిక్షణను మారుస్తామని డిఎస్పి చెప్పడంతో తీన్మార్ మల్లన్న తదితర సంఘాల నాయకులు తీవ్రస్థాయిలో డిఎస్పి తో వాగ్వివాదానికి దిగి పోలీసుల తీరును తప్పుపడుతూ మరో మారు పోలీస్ స్టేషన్ ముందు పెద్ద ఎత్తున రాస్తారోకోకు పూనుకున్నారు. సందర్భంగా పోలీసుల తీరును ప్రజాసంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు బీసీ సంఘాల నాయకులు తీవ్రస్థాయిలో ఎండగట్టారు. కుమ్మెర బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. దాడి చేసిన 8 మంది పై హత్య, దాడి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వంటి కఠినమైన చట్టాలను పెట్టి శిక్షి ంచకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేసి నిందితులను కాపాడుతున్న రాజకీయ నాయకులు పోలీసుల తీరును ప్రజల్లోకి తీసుకెళ్లి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఇదిలా ఉండగా నిందితులపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరిగిందని దాడికి బాధ్యులైన వారిని నలుగురిని అరెస్టు చేయడం జరిగిందని వారిని కోర్టులో హాజరు పరుస్తామని నాగర్కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ మీడియాకు తెలిపారు. కేసులు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని ఎవరైనా రాస్తారోకోలు ఆందోళనలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



బాధితులతో మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

## తాటిపాములలో పెద్దమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మెగారెడ్డి

**శ్రీరంగాపూర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** శ్రీరంగపురం మండలం తాటిపాముల గ్రామంలో పెద్దమ్మ గుడి నిర్మాణానికి ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తుడిమేగారెడ్డి భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే తూడిమెగా రెడ్డి మాట్లాడుతూ గ్రామదేవతలను పూజించడం గ్రామంలో గ్రామదేవతల ఆలయాలు నిర్మించడం ఎంతో శుభసూచకమని ఈ ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ నెట్‌బాల్ ఫైనల్‌కు నారాయణపేట బాలుర జట్టు

**నారాయణపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** స్థానిక మహబూబ్‌నగర్ స్టేడియం మైదానంలో ఈనెల 20 నుండి 23 వరకు జరుగుతున్న రెండో రాష్ట్రస్థాయి సీఎం కప్-2026 నెట్‌బాల్ పోటీల్లో నారాయణపేట జిల్లా బాలుర జట్టు ఫైనల్‌కు చేరుకుంది. ఈ విషయాన్ని డివైఎస్ఓ వెంకటేష్ తెలిపారు. జట్టు ప్రదర్శనపై అమేచ్యూర్ నారాయణపేట నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా. శెట్టి రమేష్, కార్యదర్శి డా. రామ్మోహన్ గౌడ్, సీనియర్ ఉపాధ్యక్షుడు రాజారామ్, ఉపాధ్యక్షులు వెంకటేష్, కనకప్ప హర్షం వ్యక్తం చేశారు. రేపు జరిగే ఫైనల్ మ్యాచ్‌లో బాలురు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించాలని ఆకాంక్షి ంచారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి జూపల్లి

మొదటి పేజీ తరవాయి భాగం..

ఏర్పడి చనిపోయిందని తెలుసుకొని వారి కుటుంబాన్నీ పరామర్శించి వారి కుటుంబానికి మనోధైరం కల్పించడం జరిగింది. తర్వాత చిన్నమరూర్ గ్రామము లో యువకుడైన పింజరి బాలపీర్ గుండెపోటు తో మరణించాడు అని తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి బాలపీర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి మనోధైరం కల్పిస్తూ భరోసాను ఇవ్వడం జరిగింది. పిల్లలకు విద్యకి అయ్యే ఖర్చు భరిస్తానని తెలియజేశారు. అలాగే వెల్లటూరు గ్రామం లో గంగపుత్ర సంఘం భవన నిర్మాణానికి మంత్రి జూపల్లి కృష్ణారావు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చెయ్యడం జరిగింది. మంత్రి చొరవతో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ ద్వారా చిన్నంబావి మండలానికి 2 మోటర్ బైక్ లు, వీపనగండ్ల మండలానికి 2 మోటర్ బైక్ లు శాంక్షన్ కావడం జరిగింది. వాటిని మంత్రి చేతుల మీదుగా వికలాంగులైన లబ్దిదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, యువ నాయకులు వికలాంగుల సంగ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## క్రమశిక్షణ దేశభక్తి ఉండాలి

**బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంతి కుమార్**




శాంతి కుమార్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** నిస్వార్థ సేవ, క్రమశిక్షణ, దేశభక్తి ఉంటే ఎవరికైనా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంతి కుమార్ పేర్కొన్నారు. సరస్వతి విద్య పీఠం, పాలమూరు విభాగ్ ఆధ్వర్యంలో అప్పన్నపల్లి వద్ద బృందావన్ గార్డెన్స్‌లో నిర్వహించిన శిశుమందిర్ పూర్వ విద్యార్థులు ఆచార్యుల మహా సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు, ఆచార్యులతో ఆత్మీయంగా కలుసుకుని విద్యాసంస్థ అభివృద్ధి, విలువల ఆధారిత విద్య ప్రాముఖ్యతపై అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రతి పూర్వ విద్యార్థి తన తన వృత్తి, సామర్థ్యాల మేరకు మాతృభూమికి సేవ చేయాలని విజ్ఞప్తి చేశాను. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీవితాన్ని ఉదాహరణగా పేర్కొంటూ, సాధారణ కుటుంబం నుండి దేశ సేవకు అంకితభావంతో ఎదిగిన ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. శిశుమందిర్‌లు సంస్కారం, దేశభక్తి, నైతిక విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి పునాది వేస్తున్నాయని అభినందించారు.

